Estd. 1938
ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first!
తెలంగాణ • ఆంధ్రప్రదేశ్
స్మార్ట్ ఎడిషన్
After Noon 2 pm
శుక్రవారం
27-10-2023

# సెకండ్ లిస్ట్ ఫైనల్

## 53 స్థానాల అభ్యర్థులకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్

- ఇవ్వాల జరిగిన కాంగ్రెస్ సీఈసీ భేటీలో ఆమోదం
- ఏ క్షణంలోనైనా జాబితా విడుదలకు చాన్స్
- ఆశావహుల్లో పెరిగిన ఉత్కంఠ



2లో..

తెలంగాణ మలివిడత అభ్యర్థుల జాబితా ప్రకటన నేపథ్యంగా సాగిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ముగిసింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన శుక్రవారం ఉదయం గంటన్నరపాటు ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో 53 స్థానాలకు అభ్యర్థులను ఫైనల్ చేశారు. కాగా, ఈ జాబితాకు ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. ఏ క్షణమైనా తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది.



తనను అంతం చేసేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్ర పన్నుతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు.. ఈ మేరకు ఏసీబీ కోర్టు జడ్జికి లేఖ పంపారు. తన భద్రత, ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆయన 3 పేజీల లేఖ రాశారు.

5

# నన్ను చంపేస్తారేమో?

## కుట్ర జరుగుతోంది

- ఏసీబీ కోర్టుకు చంద్రబాబు లేఖ..
- పోలీసులకు తెలిపినా పట్టించుకోలేదు

### భువనేశ్వరి పరామర్శ!

- మృతుల కుటుంబాలకు సాయం
- నేడు సంఘీభావ యాత్ర ముగింపు



# హామీలిచ్చేయ్!

## అటెన్క చూద్దాం..

- ఇదీ తెలంగాణలో పార్టీల తీరు
- ఎడాపెడా హామీల వర్షం
- రాష్ట్ర బడ్జెట్ సైజ్ రూ. 3.5లక్షల కోట్లకు మించితేనే ఇవన్నీ సాధ్యం
- రాబడులు రూ. 1.40లక్షల కోట్లకు మించని వైనం

2



హామీలేవైనా ఇద్దాం...అధికారంలోకి వచ్చేద్దాం అన్నట్లుగా తెలంగాణలో రాజకీయ పార్టీలు ఎడాపెడా హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఇందులో సంక్షేమ రంగంపై ఎక్కువ హామీలనిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలను అన్ని పార్టీలూ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు, బహిరంగ సభలు సంక్షేమ రంగానికే అత్యంత ప్రాముఖ్యతనిస్తూ హామీలను గుర్తు చేస్తూ ముందుకు సాగుతున్నాయి. అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలు ఇదే దారిలో పయణిస్తున్నాయి. బీజేపీ ఇంత వరకు మ్యానిఫెస్టో విడుదల చేయకపోయినా వారి ప్రాధాన్యత సంక్షేమానికేనని ఆపార్టీ పెద్దలు ఇప్పటికే ప్రకటించారు.








# ఏడు కిలోల బంగారం పట్టివేత

- సంగారెడ్డి జిల్లాలో చెకింగ్
- తనిఖీల్లో పట్టుబడ్డ ఆధారాలు లేని సొత్తు

2







# కాంగ్రెస్‌లోకి నీలం మధు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే

పటాన్ చెరు యువ నేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పటాన్ చెరు నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. దక్కక పోవడంతో కారు దిగారు. తాజాగా ఆయన కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

**మోత్కుపల్లి, ఆకుల లలిత..**

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే సమక్షంలో కండువా మార్చుకున్నారు. మోత్కుపల్లితో పాటు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ కపిల వాయి దిలీప్ కుమార్, ఏనుగు రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కర్తవ్యం మరవొద్దు

## అమరుల బలిదానం ప్రేరణ కావాలి

- పాసింగ్ పరేడ్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- 175 మంది ట్రైనీ ఐపీఎస్‌లకు శిక్షణ పూర్తి
- 14 మందిని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేటాయింపు

2



వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కర్తవ్య నిర్వహణలో అమరవీరుల బలిదానం ప్రేరణ కావాలని చెప్పారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్ ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం జరిగింది. 175 మంది ట్రైనీ ఐపీఎస్‌లు శిక్షణ పూర్తిచేసుకోవడంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రైనీ ఐపీఎస్ ల నుంచి ఆయన గౌరవవందనం స్వీకరించారు.